# మంత్రి కేటీఆర్ పర్యటనను జయప్రదం చేయాలి

- తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్
- సభా నిర్వహణ ఏర్పాట్లపై బీఆర్ఎస్ శ్రేణులకు దిశానిర్దేశం
- లబ్ధిదారులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సూచన

కాశీబుగ్గ, సెప్టెంబర్ 30: వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఖిలావరంగల్‌లో ఈ నెల 6న జరుగనున్న రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పిలుపునిచ్చారు. ఓసిటీలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయన కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు, ఇన్‌చార్జీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ వరంగల్ తూర్పులో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా సభ నిర్వహణ ఏర్పాట్లపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు పొందే లబ్ధిదారులతో ఏర్పాటు చేయనున్న ఈ సమావేశానికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా నాయకులు ఏర్పాట్లలో నిమగ్నం కావాలని ఎమ్మెల్యే నరేందర్ సూచించారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేందర్


సదస్సులో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

## 'వినియోగదారుల ప్రతినిధులను అసెంబ్లీ, పార్లమెంట్‌కు నామినేట్ చేయాలి'

కాశీబుగ్గ, సెప్టెంబర్ 30: వినియోగదారుల ప్రతినిధులను శాసనసభ, పార్లమెంట్‌కు నామినేట్ చేయాలని కన్స్యూమర్ కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి కోరారు. విశాఖపట్టణంలోని వైష్ణవి కాన్ఫరెన్స్ హాల్‌లో దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల ప్రతినిధుల కార్యవర్గ సదస్సు శనివారం జరిగింది. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ వినియోగదారుల సమస్యలపై చట్టసభల్లో మాట్లాడే అవకాశం కల్పించాలని కోరారు. వినియోగదారుల ప్రతినిధులకు గవర్నర్ కోటాలో అసెంబ్లీ, పార్లమెంట్‌కు నామినేట్ చేయాలని తీర్మానించి ఆమోదించినట్లు తెలిపారు. అనంతరం ఫోర్టిఫైడ్ రైస్ ప్రాధాన్యంపై రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు డాక్టర్ చదలవాడ హరిబాబు, సీసీఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలిచర్ల సుదర్శన్, అడుప రెడ్డి గోవిందరావు, పెండోట అనిల్‌కుమార్, రామకృష్ణ, బేబి సరోజ పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న కమాండెంట్

## 'పిల్లల మేధోశక్తికి పదును పెట్టాలి'

కాశీబుగ్గ, సెప్టెంబర్ 30: పిల్లల మేధోశక్తికి పదును పెడితే సాధించలేనిది ఏదీ లేదని ఎన్‌సీసీ 10వ కమాండెంట్ ఎ.ఎన్.కండూరి అన్నారు. కాశీబుగ్గలోని ప్రభుత్వ నరేంద్రనగర్ ఉన్నత పాఠశాలలో శనివారం ఎన్‌సీసీ విద్యార్థులకు టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఈ సందర్భంగా ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యర్థపదార్థాల నుంచి ఉపయోగకర పదార్థాలు తయారు చేయడం విద్యలో ఒక భాగమన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్.వెంకటేశ్వర్‌రావు, ఎన్‌సీసీ అధికారి జె.ప్రవీణ్‌కుమార్, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'గౌడ గర్జనను విజయవంతం చేయాలి'

నర్సంపేటరూరల్, సెప్టెంబర్ 30: గౌడ గర్జనను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని మోకుదెబ్బ గౌరవాధ్యక్షుడు గొడిశాల సదానందంగౌడ్ పిలుపునిచ్చారు. అక్టోబర్ 1న జరుగనున్న గౌడ గర్జన పోస్టర్లను గురిజాలలో గౌడ సంఘం కార్యదర్శి గొడిశాల సంతోష్ అధ్యక్షతన ఆవిష్కరించారు. కార్యక్రమంలో గౌడ సంఘం గ్రామ సభ్యులు, పొదుపు సంఘం అధ్యక్షుడు జనగాం మల్లికార్జునగౌడ్, కార్యదర్శి గణేశ్‌గౌడ్, రవి, ప్రభాకర్, వేణు, రాజు, ప్రశాంత్, విజయ్, కుమారస్వామి, సంపత్, శ్రీను, కట్టయ్య, నర్సింగం, సాంబయ్య, సురేశ్, అనిల్, గణేశ్ పాల్గొన్నారు.

## పరిసరాల శుభ్రత, ఆరోగ్యంపై అవగాహన


రోడ్డును శుభ్రం చేస్తున్న కార్పొరేటర్, ఆర్పీలు, నాయకులు

పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 30: వరంగల్ మట్టెవాడ ప్రభుత్వ పాఠశాలలో శనివారం స్వచ్ఛతా కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేటర్ ఆకుతోట తేజస్వి-శిరీష్ ఆర్పీలు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి పాఠశాల ఆవరణను శుభ్రం చేశారు. అలాగే, పాపయ్యపేట చమన్‌లోని వివేకానంద విగ్రహం వద్ద విద్యార్థులకు పరిసరాల శుభ్రత, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. అనంతరం కార్పొరేటర్ మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పందికొండ శివరాజ్, బీఆర్ఎస్ మైనార్టీ విభాగం డివిజన్ అధ్యక్షుడు సద్దాం, నాయకులు దాచెపల్లి సీతారం, చాగంటి కిరణ్, ఎస్కే రబ్బాని, ఇర్ఫాన్, ఇనాయత్, అశ్వక్, ఆర్పీలు పుష్ప, ఉమ, రజియా, ఆశ వర్కర్లు సంధ్య, గౌసియా, నాజియా, రమాదేవి, మల్లీశ్వరి, విజయ పాల్గొన్నారు.

## 'విద్యార్థులు సమాజ సేవలో ముందుండాలి'


సమావేశంలో మాట్లాడుతున్న హరీశ్‌కుమార్

గిర్మాజీపేట, సెప్టెంబర్ 30: విద్యార్థులు చదువుతో పాటు సమాజ సేవలో ముందుండాలని శ్రీవిశ్వేశ్వర సంస్కృతాంధ్ర కళాశాల అధ్యక్షుడు హరీశ్‌కుమార్ అన్నారు. కళాశాల వ్యవస్థాపకుడు ఆకారపు నర్సింగం గుప్తా 72వ వర్ధంతి సందర్భంగా శనివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కళాశాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హరీశ్‌కుమార్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సోనబోయిన సతీశ్, పాలకవర్గ సభ్యులు మల్యాల వీరమల్లయ్య, అధ్యాపకులు పీ రంగాచార్యులు, లింగయ్య, కుమారస్వామి, జయకృష్ణ, శెట్టి దేవరాజు పాల్గొన్నారు.

## క్షయవ్యాధిపై అందరూ అప్రమత్తంగా ఉండాలి


అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సరోజ

చెన్నారావుపేట, సెప్టెంబర్ 30: క్షయవ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెన్నారావుపేట వైద్యాధికారి డాక్టర్ సరోజ సూచించారు. ఆయుష్మాన్ భవ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలకేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలలో ప్రజలకు క్షయవ్యాధిపై అవగాహన కల్పించారు. రెండు వారాలకంటే ఎక్కువ రోజులు దగ్గు ఉంటే వెంటనే క్షణ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ సరోజ సూచించారు. వ్యాధిగ్రస్తులు మాస్క్ ధరించాలన్నారు. షుగర్ ఉన్న వారు, కరోనా వచ్చి తగ్గిన వారు క్షయ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది శివాజీ, హేమలత, మంజుల పాల్గొన్నారు.

## 'దడువాయిలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి'

కాశీబుగ్గ, సెప్టెంబర్ 30: రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో పని చేస్తున్న దడువాయిలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని సంఘం రాష్ట్ర కమిటీ కోరింది. ఈ మేరకు శనివారం లక్ష్మీపురంలోని జేడీఎం కార్యాలయంలో జేడీఎం ఎన్నారపు మల్లేశం, డీడీఎం అజ్మీరా రాజునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. దడువాయిలను మార్కెట్ కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రూ. 35 వేలు అందించాలని కోరారు. కార్యక్రమంలో దడువాయి సంఘం నాయకులు అప్పని కృష్ణ, ఎస్.సురేందర్‌రెడ్డి, గంజి సోమలింగం, వాసం సంజీవకుమార్, ఎర్రంశెట్టి అశోక్, ఆకుల పోశయ్య, పుప్పాల వీరస్వామి, వెంకట్రాములు, రాఘవులు పాల్గొన్నారు.


జేడీఎంకు వినతిపత్రం అందజేస్తున్న దడువాయిలు


కిశోర్‌కు గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే నరేందర్

## బీఆర్ఎస్‌లోకి అలకపల్లి కిశోర్

కాశీబుగ్గ, సెప్టెంబర్ 30: వరంగల్ 23వ డివిజన్‌కు చెందిన అలకపల్లి కిశోర్ బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా శనివారం ఓసిటీలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## బల్దియా సీనియర్ అసిస్టెంట్ రిమాండ్

పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 30: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్ అన్వేశ్‌ను శనివారం రిమాండ్‌కు తరలించారు. కార్పొరేషన్‌లో ఫోర్జరీ సంతకం చేసి రూ. 2.31 కోట్ల కుంభకోణంపై మట్టెవాడ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అన్వేశ్‌ను కోర్టులో హాజరు పర్చగా, పరకాల జైలుకు రిమాండ్‌కు తరలించారని మట్టెవాడ సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

## వాగ్దేవి ఫార్మసీ కళాశాలకు అటానమస్ గుర్తింపు

ఖిలావరంగల్, సెప్టెంబర్ 30: బొల్లికుంటలోని వాగ్దేవి ఫార్మసీ కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ న్యూఢిల్లీ అటానమస్ స్టేటస్ గుర్తింపు పత్రాన్ని విడుదల చేసింది. కళాశాలకు ఈ గుర్తింపు పదేళ్లపాటు ఉంటుందని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జీ కమల్‌యాదవ్, సెక్రటరీ సీహెచ్ దేవేందర్‌రెడ్డి, డైరెక్టర్ వాహినీదేవి హర్షం వ్యక్తం చేశారు.

## ముక్తార్ పాషా సేవలు మరువలేనివి

కరీమాబాద్, సెప్టెంబర్ 30: భావితరాల విప్లవ కార్మిక వర్గానికి మార్గదర్శి ముక్తార్ పాషా సేవలు మరువలేనివని ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్షుడు సాదినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. జన్మభూమి జంక్షన్‌లో ముక్తార్ పాషా శనివారం వర్ధంతి సభ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తున్నదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సభలో ఐఎఫ్‌టీయూ నాయకులు పాల్గొన్నారు.

### పేదింటి పెళ్లికి చేయూత

కరీమాబాద్, సెప్టెంబర్ 30: తవక్కల్ వెల్ఫేర్ ట్రస్టు చైర్మన్ ఎంఏ జబ్బార్ ఆధ్వర్యంలో యువతి పెళ్లికి చేయూతనిచ్చారు. 36వ డివిజన్ పుప్పాలగుట్టకు చెందిన ఓ పేదింటి ముస్లిం యువతి వివాహానికి శనివారం ఆయన ఆర్థిక సాయం అందించారు. ట్రస్టు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జబ్బార్ తెలిపారు.

### అంధుల పాఠశాలలో అన్నదానం

పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 30: శ్రీమాత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆటోనగర్‌లోని లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాలలో శనివారం అన్నదానం చేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు ముద్దసాని మల్లిక, ప్రధాన కార్యదర్శి నన్నపు సంజీవరావు, కార్యవర్గ సభ్యులు రాధిక శ్రీనివాస్, కె.గిరిజ, పి.లక్ష్మి, నీలారపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

### రేపు శంకరమఠంలో మహాగణపతి హోమం

పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 30: సంకష్టహర చతుర్థి సందర్భంగా సోమవారం ఉదయం 10.30 గంటలకు అష్టద్రవ్యములతో మహాగణపతి హోమం నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధానార్చకుడు సంగమేశ్వరజోషి ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే, సాయంత్రం 6.30 గంటలకు శ్రీశక్తిగణపతిస్వామికి ఫల పంచామృతాలతో అభిషేకం, మహా మంగళహారతి, నారాయణ సేవ ఉంటుందని పేర్కొన్నారు. భక్తులు ముందుగా తమ గోత్రనామాలు నమోదు చేసుకోవాలని సూచించారు.

### పశుసంపదతో అనేక లాభాలు

ఖానాపురం, సెప్టెంబర్ 30: పశుసంపదతో రైతులకు అనేక లాభాలు ఉన్నాయని వెటర్నరీ డాక్టర్ శ్రీలక్ష్మి అన్నారు. శనివారం దబీర్‌పేటలో పశు సంవర్ధక శాఖ, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 56 పాడి పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స చేసి మందులు పంపిణీ చేశారు. అదే విధంగా నట్టల నివారణ మందులు అందించారు. రెండు పశువులకు కృత్రిమ గర్భధారణ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నీలమ్మ, ఎంపీటీసీ భట్టు శంకర్, దుగ్గొండి వెటర్నరీ డాక్టర్ రామ్మోహన్, జహంగీర్, నర్సింహాచారి, వెంకటేశ్వర్లు, మధుకర్ పాల్గొన్నారు.

### సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలి

నల్లబెల్లి, సెప్టెంబర్ 30: సీజనల్ వ్యాధులపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పల్లె దవాఖాన వైద్యాధికారి శ్రుతి సూచించారు. లెంకాలపెల్లిలో నల్లబెల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. అనంతరం డాక్టర్ శ్రుతి మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో మురుగునీరు నిల్చి ఉండడం వల్ల దోమలు వృద్ధి చెందుతాయన్నారు. దీంతో మలేరియా, డెంగీ, చికున్‌గన్యా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవడంతోపాటు దోమతెరలు వాడాలని, కిటికీలు, తలుపులు, వెంటిలేటర్లకు జాలీలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. అంతేకాకుండా నీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది జెస్సికా, అన్నమ్మ, సాంబమూర్తి పాల్గొన్నారు.